Regd No. H. 40 / M. 3813

102653

విడిప్రతి ఒక అణా

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ సంచిక ౭౫

గోలకొండపత్రిక

హైద్రాబాదు దక్కను
శా. శ. ౧౮౬౩ వృషనామ
ఫాల్గుణ బ॥ ౧౦
గురువారము
౨-౬-౧౩౫౧ ఫ.

రంగూనునుండి బ్రిటిషు నిష్క్రమణము

జావాలో జపానువారి సైనిక పరిపాలన వ్యవస్థ

జపాను యుద్ధము

ఈ మార్చి ౧౧, ౧౨ తేదీలలో వచ్చిన యుద్ధవార్తలవిమర్శ ఈక్రింద చేయబడుచున్నది.

బర్మాలో యుద్ధము

బర్మాలో పెగూపట్టణమును జపానీయులు ఆక్రమించిరిగాని అక్కడ యింకను పోరాటము జరుగుచునేయున్నది. అక్కడ బ్రిటిషు సేనలకు ... జపానీయులు రంగూనును పట్టుకొన్నామని ప్రకటించిరి ... బ్రిటిషువారి సేనలు ... రంగూనుకు ... జపానీయులు ... చేసినారట.

ఇంతవరకు జపానీయులకు బర్మాలో కలిగిన విజయములకు కారణము రహస్యముగా ... ప్రాంతములలో జపానీయులు ... ఒక ఆస్ట్రేలియా యుద్ధవార్తావిలేఖకుడు ... ప్రకటించినాడు.

బర్మాలో ... చైనాయుద్ధ ... చెప్పుచున్నారు. చైనా బర్మాలమధ్య ... కొన్ని బాటలు ... యుండవచ్చునట.

డచ్చి ఈస్టిండీసులో పోరాటము

జావాపై ... జపానీ ... డచ్చి ... నుండి ... జావాలో డచ్చి సేనలు ... జపానీయులు ... బటేవియా ...

ఆస్ట్రేలియాసమీపమున చర్యలు

...

అమెరికాలో యుద్ధము

...

చైనాలో యుద్ధము

...

మార్చి ౧౧-౧౨ తేదీల టి వార్తలు

బర్మాలో జపానీయసేనలు ...

గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర ఫాల్గుణ బ॥౧౦ గురువారము

ఉస్మానియా విద్యాపీఠోత్సవము

ఉస్మానియా విద్యాపీఠముయొక్క సాంవత్సరిక స్నాతకోపన్యాసము రెండు వారాల్కిందట జరిగెను పచివోత్తములైన సర్. సీ. పీ. రామస్వామిఅయ్యరుగారు విద్యార్థులకు ఉపదేశముచేసిరి.

ప్రతివిద్యాపీఠములో ఏటేట గ్రాజుయేట్లకు పట్టాలిచ్చుసందర్భములో ఒక పెద్దమనిషినిపిలిపించి ఆయనచేత ఒకపెద్ద ఉపన్యాసమిప్పించుట దేశమంతటను పరిపాటియైపోయినది. స్నాతకులు గౌనులు తొడుగుకొని ఉత్సవములోచేరి ఉపదేశమునువిని పట్టాలుతీసుకొని యింటిదారి పట్టుదురు. ఈఉపన్యాసాలువినివిని చాలైపోయినది. పాపము ఉపదేశముచేసేపెద్ద మనుష్యులకునూ క్రొత్తసంగతులు చెప్పుటకు ఏమిన్నితోచుటలేదు. విద్యావిధానముబాగాలేదని కొన్నియేండ్లు తెలిపినారు. విద్యార్థులుబుద్ధిమంతులుగా ఉండవలెనని కొందరు తెలిపినారు. ఏమితోచక యుద్ధముపైనకొందరు ఉపన్యాసాలిచ్చినారు. కొందరు ఆర్థికసమస్యలపై మహోపన్యాసా లిచ్చినారు- ఇంతకంటే మించినదనివారేమిచేయగలరు? స్నాతకులు పట్టాలుతీసుకొని వెళ్లిపొయ్యేతొందరయెక్కువ- వారు స్నాతకోపన్యాసమునువినరు- కొన్నిసమయములలో అల్లరి చేయుచుందురు. కాని ఉపన్యాసకుడు మాత్రము తనచదువు పూర్తిచేసేవరకు వదలడు. ఇకముందు స్నాతకోపన్యాసాల పద్ధతితీసివేస్తే బాగుంటుంది. అనవసర మగుశ్రమ, వ్యయము, ఆడంబరము, ఇందుకనబడుచున్నవి.

ఈయేడు సర్. సీ. పీ. గారు ఇచ్చిన స్నాతకోపన్యాసములో మూడు విషయాలువ్యక్తమగుచున్నవి- ఒకటి చీనా నాగరికత- రెండవదితిరువాన్కూరు ఘనత మూడవది పూర్వకాలపుముస్లిం విద్యాకేంద్రముల మహోన్నతి. ఇదొకపద్ధతి. ఇదిబాగానేఉన్నది.

చీనావారుపూర్వము గొప్పవారుగా ఉండిరి. ముస్లిములు ఒకకాలములో యూరోపుఆఫ్రికా ఏషియా ఖండముల లోని కొన్నిప్రాంతాలలో గొప్పవారై యుండిరి. ఈఆదర్శాలు మనయువకులకు తెలుపుటఅవసరమే.

తిరువాన్కూరు సోదరసంస్థానము. అచ్చటవిద్యావ్యాప్తి భారతదేశమందెందునులేనట్టి మహోన్నతదశకువచ్చినదని పచివోత్తములుగారు తెలిపినారు. ఈవిశిష్టతకేమికారణము? ఇతరసంస్థానాలలో విద్యఅంతగా వ్యాపించని కారణమేమి? హైద్రాబాదులో నూటికిపదుకన్న లోపలనే విద్యవచ్చినవారుండుటయేల? తిరువాన్కూరులో ఈనాడు పురుషులలో నూటికి ౭౦ మందిన్ని స్త్రీలలోనూటికి ౩౦మందిన్ని చదువుకొనినవా రున్నారని తెలిపినారు. హైదరాబాదులోని స్త్రీలలో నూటికిఇద్దరే ఇద్దరు చదువనేర్చినవారున్నారు! ఇంతటివ్యత్యాసానికి కారణమేమి!సర్ అయ్యరుగారు తిరువాన్కూరు సంస్థానంవారు ఉస్మానియా విద్యాపీఠాన్ని అనుకరించుచున్నారని సెలవిచ్చినారు. నిజముగా అనుకరించినట్లైతే ఉభయసంస్థానాలలో ఇంతటి వ్యత్యాసమెట్లుకలిగెను? మరి తిరువాన్కూరులో ఖాస్గీబళ్లకాననమున్నదా? ఉర్దూనిర్బంధమున్నదా?లేకుంటే అనుకరణమెట్లగును? ఉర్దూ జాతీయభాషకాదా. కాంగ్రెసువారు మహాత్మాగాంధీగారిని మొదలుకొని క్రొత్తగా నాయకులైన వినోబాభావేగారినిమొదలుకొని చిన్నచిన్నపల్లె కాంగ్రెసునాయకులవరకు ఉర్దూను (లేక హిందూస్థానీఅనండి)అఖిలభారత జాతీయ భాషనుగా అంగీకరించినారుకదా- మళయాళభాషలో ప్రైమరీవరకుచెప్పితేచాలదా? తర్వాతబాలికలకు కొంతమళయాళీచెప్పి ఉర్దూనునిర్బంధ ద్వితీయభాషగాచేయరాదా?బాలురకు సాంతముగా ఉర్దూలోచెప్పి మళయాళమును ఐచ్ఛికభాషగాను పరీక్షలేనిబోధగాను ఏర్పాటుచేసి ఎం- ఏ- తరగతులలో ఇష్టమున్న ఒకరిద్దరు మళయాళములో పరిశోధన చేసుకొనుటకై అవకాశాలు కల్పించరాదా? ఇవన్నీచేసినట్లుకానరాదు- కాని తర్జుమాశాఖమాత్రము ఏర్పాటుచేసి ఉస్మానియావిద్యాపీఠమనుఅనుకరించినారని వారుస్పష్టముగాచెప్పినారు- అందుకూడా వారుపరిగాఅనుకరించలేదుఇంగ్లీషునుండి మళయాళమందు మాత్రమేకాక తమిళములోకూడా తర్జుమాలు చేయించినారట. తిరువాన్కూరులో మళయాళము మహారాజాగారిభాష కావున ఒక మళయాళానికే అందుస్థానముండవలెను తమిళానికెందు సమానస్థానమిచ్చినారు. తమిళముమాట్లాడేప్రజలురెండవస్థానము వహించుచున్నారని యీవిధముగా చేసినారు. అట్లైనచో వారు ముల్కీభాషలకును రాజభాషతో సమానస్థానమిచ్చినారు. ఇది హైద్రాబాదురాష్ట్రములో కానరాదు-

తిరువాన్కూరు విద్యాపీఠములో ఇంకాకొన్ని విశిష్టతలున్నవని సర్- సీ- పీ- గారు సెలవిచ్చినారు- అచ్చటివిద్యార్థులకుమంచివ్యాయామములను అఖాడాలను ఏర్పాటుచేసినారు- పైగా యోగాసనాలనుకూడా చెప్పించుచున్నారు-ఇది ఇతరవిద్యాపీఠాలకు అనుకరణీయము- యోగాసనాలవల్ల ఆరోగ్యము, మానసికవృద్ధి రెండును సమానముగా కలుగును- రోగాలురావు- డాక్టర్లవృత్తికి నష్టముకలుగును- ఇట్టివ్యాయామమునకుపాశ్చాత్యులు మెచ్చుకొనేవరకు మనదేశములో గౌరవమేలేకపోయెను. ఇప్పుడైనను దానికి తగినస్థానమిత్తురుగాక!తిరువాన్కూరు విద్యాపీఠములో మళయాళీపల్లెపాటలు, కథకళీవంటిఆటలు, చిత్రలేఖనము, సంగీతము ఒకఅంగముగా ఏర్పాటుచేసినారట-మనవిద్యాపీఠములో కూడా కర్ణాటహిందూస్థానీసంగీతాలునేర్పించి వాటిలోకూడా బి- ఏ- ఎం- ఏ- డిగ్రీలిస్తేయెట్లుండును? కూచిపూడి నాటకానికి ఒకడిగ్రీ, భరతనాట్యానికొకటి, దక్కనీ చిత్రలేఖనానికి ఒకడిగ్రీ ఏర్పాటుచేయవలెను- మనరాష్ట్రములో లలితకళలకొన్నిటికై ఇప్పుడు ప్రత్యేకబోధన ఏర్పాటుచేసినారు- ఇదేవిద్యాపీఠములో ఒకఅంగముగాఉండి పైవిధముగా సంగీతాదులలోకూడా డిగ్రీలు ఇచ్చునదిగా ఉండవలెనని కోరుచున్నాము-

సర్- అయ్యర్ గారు తుదిలో విద్యాపీఠసంఘేమము అను సంశాన్ని ఒకతత్వముగానిర్వచించి ముగించినారు- అందొకముచ్చటయైన వాక్యమును సెలవిచ్చినారు-

"విద్యా విషయములో మనము అన్నివిధములగు అనసూనములను సంకుచితమును, ప్రాన్వాద్య ప్రసక్తిని, పరిహరించి మనలోని సమాన ధర్మాలకు ప్రాధాన్యత నిచ్చి విభేదములను తొలగించుకొనుచుండవలెను"

అందరును అదేకోరుచున్నారు- అకోరిక క్రియారూపము దాల్చుగాక!

భారతదేశరక్షణబాధ్యత

శాసనసభలో తీర్మానము,
సర్ మహమ్మదు యాఖూబ్ గారి
ప్రతిఘటన

భారతశాసనసభయగు కౌన్సిల్ఆఫ్ స్టేటు యొక్క- ఫిబ్రవరి [illegible] తేదినాటి సమావేశములో పండిత హృదయనాథ కుంజ్రుగారు భారతదేశమునురక్షించుకొనవలసినవిధికి భారతీయులను పొందటిబాధ్యులనుగచేయుటకొరకును, దేశరక్షణకొరకు అందరినిసిద్ధము చేయుటకొరకును, గవర్నరు జనరల్ గారి కార్యనిర్వాహకసమితిలో దేశరక్షణశాఖమంత్రిస్థానమున ఆనధికారభారతీయుని నియోగించవలెనని పైఅధికారులకు తెలియజేయవలెనని గవర్నరుజనరలుగారికి సిఫారసుచేయు తీర్మానమునొకదానిని ప్రతిపాదించిరి.తీర్మానము పైచాలాచర్చజరిగినతర్వాత దానికిఅనుకూలముగ [illegible]యు ప్రతికూలముగ [illegible]యు ఓటులు నిచ్చిరి-ప్రభుత్వసభ్యులు తటస్థులుగనుండిరి-ప్రతికూలముగఓటుచేసినవారలు సర్ మహమ్మద్యాఖూబుగారితోకలిసి నలుగురు మహమ్మదీయులు, రామన్ మీనన్ గారును అయియున్నారు- ఉపన్యసించినపుడు సర్ మహమ్మద్యాఖూబుగారు భారతదేశ రాజ్యాంగమునుగూర్చియిప్పుడెట్టి వాదోపవాదములను గాని లేవదీయుట వివేకము కాదుకదా, భారతదేశమునుగురించి చర్చిలుగారే దేనిప్రకటనచేయుదలచిన దానిఆగామిగా ఉండిలోతుగ చేయవలెననియు, మార్షల్ చియాంగుకైషేక్ గారు భారతదేశమునుండి వెడలిపోవునపుడు ప్రకటించినసందేశము భారతీయులనుచాలచిక్కు స్థితిలో పెట్టినదనియు, దానివల్ల ఇంతకుపూర్వముండిన దానికంటె ఎక్కువతిరుగబాటు దేశమందు వ్యాపించినదనియు చెప్పిరి.

భారతదేశము కొరకే ప్రకటన

అమెరీగారి విమర్శ

భారతదేశపు సెక్రెటరీఆఫ్ స్టేట్ అగు అమెరీగారు మార్చి[illegible] తేదిన అప్పర్ వర్డు యూనియనులో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి: "భారతదేశ మెప్పుడుగాని బ్రిటిషువారిఆయుధములచే జయించబడియుండలేదు-ఎవరో కొద్దిమంది సైనికులను భారతీయులసమ్మతముగనుండుటవల్ల అక్కడఉండుటవల్ల మనసామ్రాజ్యము వృద్ధిచెందినది-ఇదిమనకు గర్వించదగినవిషయము- అసైనికులలో ఎక్కువమంది భారతీయులే-వారలే సామ్రాజ్యశాంతిని నిలిపిరి-ఇదిమనకు గర్వకారణము- ఈయుద్ధప్రారంభమున భారతదేశమందుసేనలో [illegible]మంది ఉండిరి-[illegible]మందిజనానికి ఒక్కసైనికుడన్నమాట-[illegible]జనానికి ఒక్క బ్రిటిషుసైనికుడు మాత్రమేఉండెను-అట్లయినను భారతదేశమందలి రాజకీయనాయకులు భారతదేశపు సైనికవ్యవస్థకై అమితముగ ఖర్చు చేయుచున్నారని ఆక్షేపించుచుండిరి-దరిద్రదేశమునుండి చాలఎక్కువ అడుగుచుంటిమనిమాకుకూడ మనస్సులో సంకోచముండెను-యుద్ధమారంభమగుటకు కొద్దికాలముముందు భారతీయసేనకు యంత్రసామగ్రిని సమకూర్చవలసివచ్చినపుడు అందుకు అయ్యేఖర్చును మనమే భరించుట న్యాయమనిమాకనిపించినది. యుద్ధ మారంభమైనపుడు ఇక్కడమనవద్దకూడ పరికరములు లేకుండెను-యుద్ధమునకుచాలునంత పరికరములుకూడ లేకుండెను-అప్పుడే మాయుద్ధసామగ్రియు, దానినిచేయుటకు కావలసిన యంత్రములును వృద్ధియగుచుండెను- వాటినుండికొంతభాగముపైనను భారతదేశపు సైనికాభివృద్ధికైయివ్వగలుగు సామాన్యమైనత్యాగము కాదు-మొదట కొద్దిపరికరములున్న తమసంగతి గమనించినచో భారత ప్రభుత్వమువారు తమసేనలనువృద్ధిచేయుటలోను, తరిఫీదు చేయుటలోను, వాటికి పరికరములను సమకూర్చుటలోను ఆశ్చర్యకరములైనపనులను చేసిరని చెప్పవచ్చును.

"గని, కొద్దియేండ్ల క్రింద భారతప్రభుత్వముయొక్క సైనికశ్రద్ధను, అప్పుడు జరుగుచున్న యుద్ధప్రయత్నములవల్ల దరిద్రదేశముపైపడుచుండిన దుర్భరభారమును ఆక్షేపించినవారలే ఇప్పుడు [illegible] మంది సాయుధ సుశిక్షితయోధులను ఒక రాజకీయప్రకటనచే సిద్ధముచేయవచ్చునని మాచవచేయుటకంటె ఎక్కువ అసంబద్ధమైనది మరొకటియుండజాలదు-సాధారణమైన వస్తూత్పత్తి పద్ధతి యంత్రములచే వస్తువులనుత్పత్తిచేయుపద్ధతి తొలగించి వేసినట్లు సక్రమవ్యవస్థగల సమాజమును, రాజ్యమున్న వ్యవస్థలేనిసమాజముయొక్క స్థానమున నెక్కువేసెను"

మచిలీ బందరు రేవు

హైదరాబాదువారి కోరిక

మచిలీబందరు ఓడరేవును ౧౮౦౨ [illegible] నాటి ఒడంబడికప్రకారము మాకు రావలసియున్నదని హైద్రాబాదుప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వముపై ఒత్తిడికలిగించుచున్నారని యీనడుమ పత్రికలలో ప్రకటింపబడెను- రెండేండ్లక్రిందట నవాబ్ యార్జంగు బ. గారు ఉత్తరసర్కారులు రాయలసీమయున్నూ మావే. అవి మాకుస్వకముగాతిరిగి రావలెను-అని మద్రాసుబెజవాడమున్నగు ప్రాంతములలో ప్రచారము చేసివచ్చిరి- తర్వాత సర్.అ. హైదరీగారు హైద్రాబాదురాష్ట్ర మహామాత్యులుగాఉండినప్పుడు ఒకవిందులో మచిలీబందరురేవుకొరకై హైద్రాబాదు ప్రభుత్వము బ్రిటిషుప్రభుత్వముతో సంప్రతింపులు చేయుచున్నదని ప్రకటించియుండిరి. ఈమధ్యమళ్లీఒకసంవత్సరమునుండి ఈచర్చయేమిన్నీ లేకుండెను- మళ్లీఒకమాసమునుండి యిది ప్రాముఖ్యతవహించినది. హైద్రాబాదుప్రభుత్వమువారు ఇంతగాయుద్ధసహాయము చేయుచుండేవారికిసక్రమముగా [illegible] నాటి సంధిషర్తుప్రకారము చెందవలసినట్టి మచిలీపట్నము వాపసు యిచ్చివేయవలెనని చాలాఒత్తిడి చేయుచున్నారనియు దానినిఇంతలో బ్రిటిషువారు ఇచ్చివేయనున్నారనియు బ్రిటిష్ఇండియాపత్రికలలో ప్రకటింపబడెను- అందుపై ఆచ్చటిపత్రికలు అందు ముఖ్యముగా తెనుగుపత్రికలు చాలా తీవ్రముగా విమర్శించి మేము ఈమార్పును ఒప్పుకోమని వ్రాసెను-ఆతర్వాత హిందూమహాసభాధ్యక్షులైన సావర్కరుగారు ఒక పెద్దలేఖను ప్రకటనార్థము భారతదేశ పత్రికలకంపిరి- ఆలేఖ హైద్రాబాదుపత్రికలలో ఎందుకు ప్రకటింపబడలేదు- బ్రిటిషిండియాపత్రికలలోప్రకటింప బడెను- హిందువులందరున్నూ హైద్రాబాదుప్రభుత్వముయొక్క ముసల్మానులయొక్కయుతంత్రమును తీవ్రముగా ప్రతిఘటించవలెనని సావర్కరుగారు చాలాతీవ్రముగావ్రాసిరి- ఇదియింతవరకుజరిగినబందరు రేవును గురించినచరిత్ర.

పైవిషయాలనుబట్టి స్థానికపత్రికయగుదక్కన్ క్రానికల్ వారు ఊరకుండక కొంతపరిశోధనచేసినారు. అధికారవర్గమును విచారించవాటిట్లు తెలియవచ్చినదని తమ [illegible] మార్చి పత్రికలో ప్రకటించినారు-

"హైద్రాబాదు ప్రభుత్వమువారు బందరు తమకేకావలెనన్ని దానిని చేసుకొనుటకు కాటకూడా కావలెననికోరియుండలేదు-కానిబందరురేవుతో మేము ఏఆటంకమున్నూ లేకుండా [free use] పనితీసుకొంటామన్ని ౧౮౦౨నాటి సంధిప్రకారము మాకిట్టిహక్కుకలదనిన్నీ హైద్రాబాదు వారుకోరినారు-

దేశీసంస్థానాలు ఫెడరేషనులో చేరవలెనని ఆలోచనలు జరిగినకాలములో హైద్రాబాదు ప్రభుత్వమువారు ౧౮౦౨నాటి సంధిగూర్చి విచారించియుండిరి- ఆసంధిలోని నిబంధనలలో గవర్నరుజనరల్ హైద్రాబాదువారు ఏ ప్రాంతానికైనాసరే ఎగుమతిదిగుమతులపై సుంకాలుతీసుకొనమన్ వ్రాసియిచ్చినారు- హైద్రాబాదులోనికి దిగుమతిఅగు సరకులపై బ్రిటిషువారు సుంకాలుచేయుటచేత వారు నిజాం ప్రభుత్వగారిపటముపై చాలా భారమైనట్టిన్ని అన్యాయమైనట్టిన్ని పన్నులను మోపుచున్నారు. దేశాలలోనికి కాశ్మీరులోనికి వెళ్లే సరకులపై సుంకాలులేనప్పుడు హైద్రాబాదులోనికి వెళ్లేసరకులపై యెందుకలిగించుకొంటామనిన్నూ విచారించియుండిరి-

౧౮౦౨నాటి సంధి ప్రకారము మచిలీబందరురేవు తెరచేవుగాకూడా హైద్రాబాదువారు వాడుకోవచ్చుననిన్నీ అచ్చటవారు తమ వ్యాపారకోశాలను స్థాపించు కోవచ్చుననిన్నీ అంగీకరింపబడినది- కావున ఆ సంధిప్రకారము బ్రిటిషు ప్రభుత్వమువారు అంగీకరించకపోతే హైద్రాబాదుప్రభుత్వమువారికి సముద్రరేవులపై వచ్చుసుంకములో భాగమియ్యవలసియుండుననియు, సుంకముల (టారిఫ్) నిర్ణయములో హైద్రాబాదునకూడా విచారించ వలసియుండుననియు బ్రిటిషుఇండియా ప్రభుత్వానికి హైద్రాబాదుప్రభుత్వము తెలిపినదని తెలియవచ్చినది."

బ్రిటిష్ ఇండియాలో సివిల్ పయనీర్ దళం

ప్రభుత్వం జారీచేసిన క్రొత్త ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, మార్చి[illegible]-

బ్రిటిష్ఇండియాలో సివిల్ పయొనీర్ ఫోర్సు అనునది ఏర్పాటుచేయవలెనని ఒకఆర్డినెన్సు జారీ చేయబడినది.

ఈదళం నిర్వహించవలసిన విధులు క్రింద నుగనుండును:-

(౧) భవనాలునిర్మించుట, పడగొట్టుట, కూలినశిధిలములనుఎత్తివేయుట, ఆస్తులనుమనుష్యులను రక్షించుట, (౨)కోట్లుభవనాలు, డాకులు, విమానాశ్రయాలునిర్మించుట, (౩)పరభరాబండ్లలోను, ఓడలలోను, సరకుచేయు [illegible], దించుట- (౪)ఫ్యాక్టరీలలో, వర్క్ షాపులలో, షిప్ యార్డులలో పనులుచేయుట. (౫) బ్రిటిష్ఇండియారక్షణకు, ప్రజారక్షణకు, యుద్ధనిర్వహణానికిఅవసరమని కేంద్రరాష్ట్రప్రభుత్వాలలో యేవైనను తోచు మరేదయిన పనులుచేయుట.

మున్ముందుగుచేయబోవు నిబంధనలకు కట్టుబడి కేంద్రప్రభుత్వము ఈపనులన్నింటినిమిత్తము కొంతభాగ్యవిధించును, ఉన్న ఫోర్సులను రద్దుచేయుటకును, క్రొత్తవి యేర్పాటుచేయుటకును కేంద్రప్రభుత్వానికి అధికారముండును.

ప్రభుత్వ ప్రకటన

ఈదళము బ్రిటిష్ఇండియా అంతటను పనిచేయునుగాని, విదేశాలకు పంపబడదని ఇండియా ప్రభుత్వము ప్రకటించినది. యుద్ధకార్యాలకొరకై ఇటువంటిదళాలను ఏర్పాటుచేయుటవల్ల దేశరక్షణకుతరచుగునని భావించబడుచున్నది- ఇందులో భారతీయులేఉందురు- ఇప్పటిమట్టుకు వీరిసంఖ్య ౧౦౦౦౦వరకుఉండునని అధరాష్ట్రాలలోఇదిఏర్పాటుకాగలదు-ఆయా రాష్ట్రప్రభుత్వాలకు అధికారముండును- ఇండియాలో దేశరాష్ట్రమునను సంస్థలకు కేంద్రప్రభుత్వపుఉత్తరువు అవసరము, కేంద్రప్రభుత్వపు అనుమతిమీద రాష్ట్రీయప్రభుత్వము ఈదళాలకు అధికారులను నియమించగలదు. వారిలో కమాండెంట్ లకు[illegible]రు. మొదలు ౧౦౦౦రు.వరకుజీతాలుఇవ్వబడును. సెకండ్ లెఫ్టినెంటులకు [illegible]రు.మొదలు [illegible]రు. వరకు ఇవ్వబడును.

నియామకములజరిగినమీదట అధికారులుపైనశిక్షణాలయములలో రెండువారాలుశిక్షపొందవలెను-అయితే ఈదళములఏర్పాటు అవసరముకాకుండాఉండుటకు పైస్థలాలకు చెందిన కొందరుఅధికారులను వాక్యములకుగారాష్ట్రీయ ప్రభుత్వాలకుఇచ్చుట జరుగును.

రాష్ట్రీయప్రభుత్వము ఉచితమని భావించిన తరగతులనుండి ఈదళములకు మనుష్యులను తీసుకొందురు-మనుష్యులవలెనే నాన్ కమిషన్డుఆఫీసర్లు (హావల్దార్ నాయక్)లతోచాలుఉందును- ఓ క్కొక్క సివిల్ పయొనీర్ కు నెలకు[illegible]రూపాయలజీతం, ఉచితంగా తిండి,బట్టలు,ఇల్లు ఇవ్వబడును.

నగరాలంకార శాఖానివేదిక

హైద్రాబాదు నగరాలంకారశాఖానివేదిక ౧౩౫౦ఫసలీది ప్రకటితమైనది- అందుకనబడిన దేమనగా సంవత్సరకాలములో [illegible] లక్షల [illegible] వేలు ఖర్చుపెట్టినారు- అందు [illegible] లక్షల [illegible] వేల [illegible] వాడలలో పారిశుద్ధ్యమును చక్కబరుచుటకు ఖర్చుచేసినారు- అస్తవ్యస్తముగా ఉన్నచోట్ల చక్కబరుచుటకై [illegible] ఇండ్లను [illegible] లక్షల [illegible] వేలకుకొని కట్టినారు- బ్రహ్మచారులబంగ్లాలను సేకరించుట మార్కెటువద్ద ఒకబంగ్లాను [illegible] వేలకు కట్టించినారు. పెలిస్తానుపై [illegible] అమ్మివేసినారు. ఇంకా [illegible] అమ్మబడి [illegible] వేల రూపాయలు వ్యయముచేసినారని తెలిపినారు.

దయానంద వైదికఆశ్రమస్థాపన

(ఉ. వి)　　అలూరుముక్తా
(తా. ఆర్మూరు)

౨౩-౨-౪౨ రోజున యం చిన్నయ్యగారి కుమారునినామకరణసంస్కారము శ్రీపండితడి. వి స్వామిగారి పౌరోహిత్యమునజరిగెను. రమేచంద్రఅనుపేరుపెట్టబడెనది. శ్రీస్వామిగారు యొక్క అపీలుపగ్రామపెద్దలు ఆనందముకలిగిరి. ౧౦౦-౦-౦లు చందాప్రోగుచేసి సొంతయిల్లుకొని అయింటిలో వైదికపాఠశాల గ్రంధాలయంస్థాపించుటకు నిశ్చయించి దయానందవైదికఆశ్రమముపేరుతో శ్రీస్వామిగారిఅధ్యక్ష్యమున యం చిన్నయ్యగారిచే ధ్వజవందనము చేయబడెను.

సిరిసిల్లలో మద్యనిషేధ సభ

(స్వ.వి.)　　౨౯-౨-౪౨

వైశ్యసేవాసంఘముసాయంత్రము సుమారుఐదుగంటలకు వెంకటరావుగారు వకీలుగారి ఇంట్లోజరిగినది. జంబుఖానాలుపఱచియుండెను కుర్చీలు వేసియుండెను. కొంతమంది సర్కారుఉద్యోగులుండరు వకీళ్లు సాహుకార్లుండియుండిరి, జంబుఖానాలపై కొంతమందిబడిపిల్లలుండిరి- మూటికిమించనిజనముతో సభజయప్రదముగా జరిగినది. జే రాంరావుగారు హైకోర్టువకీలు అధ్యక్షత వహించియుండిరి- ఖాజా మొహియుద్దీన్ గారు వకీలు భూమయ్యగారువకీలుగారలు ఉపన్యసించిరి-వ్యవసాయదారులో నాగారుకూడ ఉపన్యసించిరి, యన్ భూపతిరెడ్డిగారిట్లుచెప్పిరి,-ఈసభపేరుకు మాత్రము బహిరంగసభ- బీదకూలీలు,హరిజనులు దేశాయిగారింటికివచ్చుటకు భయపడిరా లేరు- త్రాగవివారికి కల్లుకల్లనష్టముచెప్పిన లాభమేమి?”

సాహెబునగరంవారిని దోచుట

(ఉ.వి) ౩-౩-౪౧ సాహెబునగరం
(నల్లగొండజిల్లా)

౨-౩-౪౧ శనివారు పరూరునగరంలో పెండ్లిముగించుకొని నేడుసాయంకాలం ౫౪ టలకు మాగ్రామంగొంతొన్ని గ్రుడు వచ్చుచుండగా వారిలో నల్లగొండకోర్టుపైన లాయరుగారుగారింగ దగ్గరికిఅమృతపల్లికి ముగ్గురు దుండగీండ్రుకత్తులు కటారులతో ముందుసైకిలుపైవచ్చుచున్న పురోహితుని అడ్డగించి ఆయనకడనున్న సంభావనబాపరుద్రవ్యమును దోచుకొనిరి- అంతలోనేపెద బ్రాహ్మణునివదలి వెనుకవచ్చుచున్నరింబలివారిని అడ్డగించి వారికడనున్నద్రవ్యమునుకూడాదోచుకొనిరి- ఈవిధముగా అరోడ్డుపైన రెండుమూడుచోట్ల దోపిళ్ళుజరుగుటను పోలీసువారువినిపొంచివుండి దుండగులను బంధించిరి-కానిఅందులో యిరువురుతప్పించుకొని పారిపోయిరి-మిగిలినవారినిని హయాతునగరపుఆమీనుకచేరికి తీసికొనిపోయినోయుచున్నస్వామ్మును పట్టుకొనినట్లు వినికిడి- పట్టపగలె యిట్టిదోపిళ్లు జరుగుచుండుటచే మాగ్రామజనులు చాలాభీతులైయున్నారు. కావున సర్కారువారు శ్రద్ధవహించి నల్లగొండరోడ్డుపై 8/1మైలు పరిసరములలో తగిన ఇంతెజాం చేయించగలరనిఆశించుచున్నాము- ఇంతకుముందుకూడా రెండుమూడుదోపిళ్ళయిట్లేజరిగినవి.

తారామతిపేట

[స్వ.వి] ౧౬-౦౩-౪౧ ఫ.

పశ్చిభాగ్ జిల్లాలోని షర్కీతాలూకాలోని తారామతిపేటలో త్రాగుటకునీరులేక కల్లుపరుగించుచున్నారు-బీదసాదలు రబ్బిపంటలు లేక కూలీలుదొరకక చాలాబాధలు పడుచున్నారు- మాఊరికి పెద్దపట్టేదారుఅయిన హాకింరంకరంగయ్యగారు ఇపుడిచటికి పన్నెండుమైలుకై వచ్చి ౧౫రోజులనుండియున్ననుఒక్క చిల్లిగవ్వయైనను దొరకుటలేదు- రబ్బిపంటలు బొత్తిగాలేవు- ఖునాసపంటలు కొద్దిగామాత్రమేపండినవి

పల్లెటూరిప్రజల తపాల అవసరము

అంతవరము,షేబునర్తి

పల్లెటూరిప్రజలు నగరవాసులకంటె మిక్కిలి అవిద్యావంతులుగాను, అనాగరికులుగాను, ఆర్థీయ్యలుగాను, సోమరులుగాను యున్నారనుటలో సందియములేదు- పల్లెవాసులవల్లనే పన్నులుపొందబడు ప్రభుత్వాదాయము పెరుగుచున్నదిగదా? కాని ప్రభుత్వమువారు వీరికెట్టిసౌకర్యములనుకల్పింపక ఆల్పాదాయమునొసంగెడు నగరవాసులకు పలువిధములైన సౌకర్యములు, అనగా దూరశ్రవణయంగము, ఆకాశవాణి యంత్రములు, తపాలకార్యాలయములు, విహారారామములు,పఠనాలయములు మొదలగునవి కల్పించుచున్నారు- నగరవాసులకు పైసౌకర్యములను కల్పించవలదనికాదుకాని కనీసము ప్రాథమికశిక్షనొసంగు పాఠశాలలు, రెండురెండువారములకైనా ఒకమారు తపాలాయందున్నట్లు సౌకర్యము దయామయులగు ప్రభుత్వమువారు పల్లెప్రజలకుఏర్పాటుచేయించుటఅవసరము-షటుల ఏర్పాటుచేయించినట్లయిన వార్తాపత్రికలు తెప్పించి ఖండఖండాంతర విషయములనుతెలుసుకొని కొందరైనాబాలలో ప్రజలుఅవిద్యనుఅనాగరికతనుపారద్రోలి నేటినాగరికతాప్రపంచమందుతలయెత్తగలరు-అంతవరముఅనుగ్రామములో,చండికాగ్రంథాలయమునకు నిత్యవార్తాపత్రికలుతెప్పింపు ఉదారులుండియు తపాలాసౌకర్యములేనికారణముచే విముఖులగుచున్నారు-అవిద్యనునశింపజేయవలయునన్న పాఠశాలలేకాదు, వార్తాపత్రికలనుముఖ్యావసరము- వార్తాపత్రికలు అందవలయునన్న తపాలాసౌకర్యము అత్యవసరము-తపాల సౌకర్యమును గురించి కొందరోజులక్రితము విన్నపముపాతయగు గోలకొండపత్రికలు తమసంపాదకీయమునందు యుక్తముగా ప్రభుత్వమునకిది విన్నవించియుండిరి- మన ప్రధానామాత్యులుగారు గుల్బర్గా పర్యటనసందర్భమున ప్రజలనుద్దేశించిఇచ్చినవినతిపత్రమునుగ్రహించిరిక దా-మీన్యాయమైన కోరికలు సిద్ధించువరకు గట్టిగా ప్రభుత్వమునకుమొరపెట్టుకొనుడు- న్యాయమైనచో సిద్ధింపచేయుదుమనిరి-కావున దయామయులగు ప్రధానామాత్యులవారు యీన్యాయమైనకోరికలప్రసాదించి శాశ్వతకీర్తిని పొందుదురుగాక-ప్రజాసంస్థలు వీటివిషయమై విన్నవించి సిద్ధింపచేయవలయునని మనవి.

యిరివెంటి జగన్నాథశర్మా-వైద్య.

నిజాంరాష్ట్రపద్మశాలీయ సంఘనాయకులకు విజ్ఞప్తి

ఇదివరలో ద్వితీయనిజాంరాష్ట్రపద్మశాలీయ మహాసభమానుకోటలో జరిగియుండెను, ఇప్పటికిసంవత్సరముకావచ్చుచున్నది. తృతీయమహాసభ చేయుకాలము సమీపించినది. ఆ-వసభజరిగినప్పటినుంచిఒక కార్యవర్గసమావేశముగూడా జరుగలేదు. అందువలనకార్యకర్తల ఉత్సాహముతగ్గినట్లు కనుపించుచున్నది తూడవమహాసభజరుగనితీరుకు యింతవరకుసంఘాభివృద్ధికి చేసినకృషిలోపించును, కావుననీసంవత్సరము మహాసభచేయుటకుత్సాహవంతులగు కార్యకర్తల సమావేశము ఏర్పాటుచేసి సంఘాభివృద్ధికితోడ్పని తోటిమాసోదరులను అత్యంతఉన్నతస్థితికి తేగలందులకు పాటుపడగలందు కు కోరుచున్నాను,

ఇట్లు, కె. వీరయ్య, డాక్టరు,
మానుకోట

గడ్డివాముల దహనం

(ఓ.వి)-౨౪-౪-౪౧ పాములపర్తి జాగీర్

ఈగ్రామములో నిన్నరాత్రి ౯½ గంటలకు శ్రీయుత వెంకటరెడ్డిగారి గడ్డివాములు సుమారు రెండువేలరూపాయలవి కలవి అకస్మాత్తుగా అంటుకొని భస్మావశిష్టములయి యున్నవి- ఈవాములప్రక్కగానున్న పశువుల

వెరివెంగళప్ప కవిలెకట్ట

ముద్దులసమ్మేళనని పుస్తకాలుపుస్తకాలు వ్రాసివేసినారు, అందు ముద్దులవిలువనుగురించి వ్రాయలేదు-ముద్దులకుచాలావిలువయున్నది. దాని పరీక్షించవలెనంటే వీధిలో నాయ్యేఒక స్త్రీని ముద్దుపెట్టుకుంటె తెలుస్తుంది, రెండురూకలుమునిసిపల్ పకోరా, ౧౦౦మందిచుట్టుమూగి తలాఒకతిట్టు విసరివేయుట, పోలీసువాడువాజరగుట, కోర్టులో వ్యవహారం, జుర్మానా, ఇవంతవిలువైనవేకదా! అయితేఒక స్త్రీపరపురుషుని నడివీధిలో బలవంతంగా ముద్దుపెట్టుకుంటేఏమౌతుంది- పురుషులు పరములుతిట్టరు-కోర్టుకెక్కరు- ఇతరులుకూడాతిట్టరు- అయితే పాశ్చాత్యదేశాలలో ఎక్కడైనా ఎప్పుడైనా ఇట్టిదిజరుగుతే పురుషుడు కోర్టుకెక్కి మానసష్టంఇప్పించుకొంటాడట-

యుద్ధంవచ్చినతర్వాత ముద్దులవిలువ మరీహెచ్చింది-రెండునెలలక్రిందట బొంబాయిలోఒక ఆంగ్లవనితఅందరికంటె యెక్కువయుద్ధచందాయిచ్చేవానికి ముద్దుఇస్తానని ప్రకటించింది-సర్ విక్టర్ సాసూన్ అనేవొక గొప్ప కోటీశ్వరుడు, ౧౦౦౦రూపాయచందాయిచ్చి ఆమెను ముద్దుపెట్టుకొన్నాడు- ఇంగ్లాండులోకొందరు యువతులు యుద్ధంచందా యిచ్చేవారికంతా ముద్దులిస్తాముని యింతపైకానికెన్నిముద్దులనినిర్ణయించి ఆలాగే చందాలు వసూలుచేయుచున్నారు. రెండునెలలవాడు ఒకామెఅందరికంటె యెక్కువపాతఅల్యూమినియం పాత్రలుతెచ్చి యుద్ధానికిచ్చేవానికి ముద్దిస్తానన్నది. ఒకడుఆదేపనిచేసినాడు- ఆమెవాగ్దానముప్రకారము ముద్దిచ్చినది.

...　　...　　...

అండలాలోనక్షత్రశాస్త్రసంఘము వారు ఒక “రాకెట్”కనిపెట్టినారు, అది ౧౫౧.౨ టన్నుఅది-దానిలో ౧౧౫౦టన్నుల పేలుడుమందును- దానినిఅవిరిగాచేసి పైకిపంపుదురు-అది ౪౫౦ టలలో చంద్రమండలములో దిగువట- పాశ్చాత్యులను ఈభూలోకం చాలకపోయినది ఇకపరలోకములచింతలో నిమగ్నులైయున్నారు

...　　...　　...

ఒకనెలక్రిందట తిరుపతిదేవస్థానానికి ఎవ్వరోదాత ఒకఏనుగును బహుమానం చేసినారు- ఏనుగువచ్చిందన్నమాటనేకాని వెంటనే వైష్ణవులతో ముష్టియుద్ధం బయలుదేరింది. గద్దెఅడ్డనామాలు ఏనుగుతొండముపైనపెట్టవలెనని ఒకశాఖ గద్దెలేనినామాలుపెట్టవలెనని ఇంకొకశాఖ తగవులాడినారు వడిహాల్ తెంగిల్ వివాదము ముదిరిపోయింది-పశువులకుకూడా కులాలను ఏర్పాటుచేయుచున్నారు మనఆచార్యులు. కులాలనుతొలగించండిఅంటే మేముపశువులకుకూడా కులాలను కులశాఖలను ఏర్పాటుచేస్తామని పట్టుబట్టినారు- మనఆచార్యశేఖరులు.

...　　...　　...

పూర్వముఔరంగజేబు గోలకొండ కోటను ముట్టడిచేసినప్పుడు గోలకొండ తోపులదెబ్బకు కోటనుసమీపించినారే లేకపోయిరి-కోటవద్దనుండేకందకంపూడ్చేదానికి ఒకగంపమన్నుకు ఒక బంగారునాణెము ఔరంగజేబు ఇచ్చినాడని చరిత్రకారులువ్రాసినారు. అదిపాతకథ-ఈనాటి కథమూడండి- ఎక్కడైనా నీళ్ళుకొన్నవారున్నారా? మఱయానుండి బర్మానుండి పారివచ్చినవారు ఒకగ్లాసునీళ్ళకు రాణాలు ఒకకప్పుకాఫీకి ౧రూపాయి ఒకప్లేటుఅన్నానికి-అరూపాయిలు ఇచ్చుకొన్నారట. ——

గావడులుకూడా అంటుకొనినవి- కానిప్రజలు మహాపయాసతోకాలలను చల్లార్చినారు-వాములను చల్లార్పుటకు ప్రయత్నించిరి- కాని యది వారిశక్తికి మించిపోయెను- ఈకరువురోజులలో ఇతరగ్రామములనుండి గడ్డిరానిచ్చుటలేదు-సదరురెడ్డిగారికి సుమారు ౧౦౦పశువులున్నవి-వాటిస్థితియేమికాలోగ్రనో దైవమునకేఎరుక!

దివ్యవాణి పత్రికలోని అసందర్భపు వ్రాతలు

యర్రా నరసింహశాస్త్రి, బి. ఏ.

సూచన

(నేనీవ్యాసాన్ని నా స్వంతబుద్ధితో నే వ్రాశాను- దీనికిసహాయంగా నలుగురిన్నీ హితుల్ని ప్రోద్బలంతో డాపుంది- ఈవ్యాసంలోని ప్రతిసందర్భాన్నీ కోరినవారు పరిశీలించి తగిన విమర్శనుపూనుకుంటే జవాబుయిచ్చే బాధ్యత గూడా నాదే, ఇంకా కొన్ని విమర్శనీయమైన సంగతులను విడిచిపెట్టాను- క్రమేపినావి లం చూ ము కొ ని ప్ర క టి స్తా ను-ఇందులోని ప్రతివిషయంచదువరులు బాగా మననంచేసుకొని గ్రహించాలి. ఎవరైనా బుద్ధిమంతులు వ్రాతల్లోగూడా తప్పందని సద్విమర్శచేస్తే ఆదియథార్థమైనదిగా తోస్తే నాతప్పులు దిద్దుకుంటాను. "కాపికాపి పరస్వతి"అన్నట్లు పాండిత్యప్రతిభావిశేషాలుఅన్ని ఒక్కరియందే పరాకాష్ఠను పొందలేదన్న సత్యంనాకు తెలుసు, లోకానికినిజమైన అభిప్రాయాల్ని తెలియపరచాలన్నవిషయంతో నేనావ్యాసన్ని యిట్టిరచనకు పూనుకొన్నాను దివ్యవాణిలో ఇకప్రచురింపే ప్రతిఒక్క వ్రాతశీర్షికను గాఢంగా విమర్శించాలనేదినా సంకల్పం)

వ్యాసకర్త.

దివ్యవాణిపత్రిక సికింద్రాబాదునుండి ప్రకటింపబడుతోంది- ఇది వారపత్రిక, గడ్డకట్టినసనాతన సాంప్రదాయాలకు సంబంధించిన వ్రాతలేవిశేషంగాకనపడతాయి. ఈయుద్ధపరిస్థితులవల్ల కాగితాలకు కరువుగావుండుటచే చేటుతగ్గించారు. పత్రికాప్రమాణంగూడా సోమవారంనుండి శుక్రవారంకు మార్చుకొన్నారు. కానిపద్ధతుల్లో మాత్రం నవీనతఏమాత్రంలేదు ఈ పత్రికాసంపాదకులు శ్రీయుత చివుకులఅప్పయ్యశాస్త్రిగారు, వీరికి"మహాకవిశిరోమణి"అను సత్కీర్తిత్సాగష సమాసంతోగూడిన బిరుదంగూడా వుంది. వీరిపర్యవేక్షణక్రింద శ్రీ ను బ్ర హ్మ ణ్య శాస్త్రిగారు మేనేజరుగావుంటూ పత్రికను నూతనపద్ధతుల్లోనడుపుతున్నారనిగూడా యీ మధ్య కర్ణాకర్ణికగవింటిని. ఇదివరకెటులున్నాయిప్పుడు శ్రీశాస్త్రిగారిహయాములోపత్రికలో కొన్ని క్రొత్తవిషయాలు వ్రాస్తున్నారుగాని అవి వారి స్వానుభవంతో జీర్ణంచేసుకోనట్లు తోస్తోంది- ఈక్రొత్తవిషయాల్ని గురించి ఒక్క-చిన్నమాట చెబుతా. ప్రమాదంవశాత్తుశరీరానికిదెబ్బతాకిగాని రుగ్మతవల్లగాని వాపుకనపడితే శరీరం బలిస్తోంది అని సంతసించేవానివిశేషంవలె నేయివివున్నాయి-

త్రిదోషాలనువాతపైత్యశ్లేష్మాలు ప్రకోపించినప్పుడు మనుష్యుణ్ణ సన్నిపాతావస్థలోకి దింపి చాలాప్రమాదస్థితికి తీసుకొస్తాయి అటులనే ఈపత్రికనుగూడ త్రిదోషాలుఆటేవాయి. అవిక్రమేపి ప్రకోపించుచున్నాయి-కావున ప్రమాదస్థితికి రాకుండాఫుండనిఅందులకు నే ను హెచ్చరిక చేస్తున్నాను- నేనుయిచ్చినయీ (Caution) న్నిగమనించాలనినాసలహా.

అత్రిదోషాలుఏవనగా [౧]పత్రికలో శీర్షికకు సంబంధములేని వ్రాతలు [౨] ఆంగ్లభాషాపరిజ్ఞానంలేకపోయినా ఆట్టిపదాలకు అసందర్భంగా వ్రాయడం [౩]సంపాదకీయం (Editorial) లోతగినంత ప్రవేశంకనపడపోవటం-ఈమూడు దోషాలు ప్రస్ఫుటంగానాకు కనిపిస్తున్నాయి-

పత్రికానడపుబాధ్యత సామాన్యమైనపనిగాదు, దాని నడ పు ట లో గల కష్టనిష్ఠూరాలుగూడ అసాధ్యమైనవే- తగినంత ఆంగ్లభాషాపరిజ్ఞానం వివిధశాస్త్రవిషయపరిశీలనం-సద్విమర్శనాపటిమ, సమకాలికుల సదభిప్రాయసంగ్రహణం-దేశకాలపాత్రతలననుసరించి చదువరులకుత్సాహకరమును విజ్ఞానయుతంబగు వ్యాసప్రకటన-రాజకీయములందును నిశితమైనబుద్ధి ఉత్తేజకరమై ప్రతిభతో కూడుకొన్న సంపాదకీయరచన మొదలుగాగల చాలవిషయాల్లో సంపాదకులు తర్ఫీతుఅయివుండినగాని పత్రికానిర్వహణం సాఫీగా సాగిపోదు. ఆటువంటిసల్లక్షణాలు నాకుఏమాత్రం ఈపత్రికలో కనపడడంలేదు-

ప్రతివిషయానికీఒకమతాన్నే ఆధారంగాపెట్టి కొనిప్రాకులాడటం ఏమిసబబో బొత్తిగాతెలియదు-యుద్ధమంత్రిత్రవదళలోకి వచ్చిందా, దీన్నిగురించిఒకచిన్న వ్యాసమైనా దివ్యవాణీ పత్రికలో వారిస్వానుభవంతో ప్రకటించారా? వారికీరాజకీయాలందు తగినంత ప్రవేశంలేనప్పుడు విదేశాల సంగతులు ఎటుల ప్రమవిస్తారు? అపరిస్థితులు గూడా ఒకపద్ధతిలోలేవు- క్షణక్షణం వింతమార్పులుచెందుతున్నాయి-కానియుద్ధసంగతులను విపులంగాప్రచురించి తేనే చదువరులకు అపత్రికమీద అభిమానంకల గకుండ యీరోజుల్లో.తదితరపత్రికల్లో ప్రచురణమైనవార్తలుసంగ్రహించి ప్రకటించుటే పత్రికానిర్వహణమైపోతోంది. ఇదిగాక ౨౩-౧-౪౨వతేదీపత్రికలో "బాలులనాడితం ద్రబతుకుటఎట్లు?"అను వ్యాసాన్నిప్రకటించారు-ఇక త్రిదోషాలసంగతి ప్రస్తావిస్తాను.

౧. శీర్షికకుసంబంధంలేనివిషయంలోనిదోషం ౧-౧-౪౨వతేదీపత్రికలో ఉన్న పేజీయందు "గురూపదేశాలు"అనుశీర్షికతో కొన్ని సంగతులు ప్రచురించారు అసలుక్రిందవ్రాసిన విషయాలకు యీశీర్షికేఅసందర్భంగావుంది- స్వల్పవిషయాలను చెబుతున్నప్పుడు "సలహా"అంటే తగివుంటుందనినాఊహ-అంతేగాని ఉపదేశంఅంటేతగదు-మానవులను ఐహికావిషయాసక్తులనుండి మరల్చి ఆధ్యాత్మికదృష్టిలోకి త్రిప్పునప్పుడు చేయునదే ఉపదేశం మంత్రోపదేశం చేయుచున్నారా అనిగూడా లోకోక్తి కలదు- చుట్ట, బీడి, టీ, తమలపాకులు యీస్వల్పవస్తువుల అభ్యాసాన్నిగురించి ఉపదేశం చెయ్యాలా? అయితే ఇందులో సత్యంవుం దుకో చేరతేలు- దీన్ని సేవించుటవల్ల జ్వరంరాదని విడిచిపెట్టారేమో ఒకదాన్ని సేవిస్తే ఇంకొకదానికి జ్వరంవచ్చుట. అంతాఅబద్ధమే-శీర్షికవిషయంలోనిసంగతిసందర్భములు అటుండనిండు,ఇకవారి ఉపదేశంసంగతిగూడ యించుకపరిశీలిస్తే దాంట్లోగూడ అంతటాఅసందర్భమేకనిపిస్తోంది. వారివ్రాతఏమిటంటే"టీకాస్తి త్రాగినా తమలపాకు జాస్తి వేసినా మతేదయాగాని చలిజ్వరంగాని తప్పకవస్తుంది" అని మేనేజరుశాస్త్రిగారుహామీయిస్తున్నారు. చదువరులు యీవిషయాన్నినమ్మి భ్రమపడకన్డు, ఇప్పుడు కాఫీహోటల్సులో టీతాగువారిసంఖ్య శాస్త్రిగారు చూస్తున్నారా! వారందరు చలిజ్వరంచే బాధపడుతున్నారా? అటులఐతే హోటల్సుమూయాల్సిందే. ప్రభుత్వంవారికి ఉపదేశంచేసి క్రొత్త"ఆర్డినెన్సు" అమలుపెట్టించండి.నే నెరిగినవాళ్ళలో ఒకగృహస్థుయీ సికింద్రాబాదులో రోజుకు కనీసం ౫,౬ సార్లు చాపానం [Tea drink] అలవాటు.ఇదిఅతనినిత్యవిధి. అతమయిప్పటికివృద్ధంగా ఆరోగ్యంగావున్నాడు- కోరినచో శ్రీశాస్త్రిగారికి వారిని చూపుతాను. ఇదియునుగాక మన హైద్రాబాదుస్టేటులో చాలామందికి "టీ"అభ్యాసం విపరీతంగావుంది ప్రమాదవశాత్తు ఆహారవ్యవహారవిధుల్లోను దైవికంగాను- మితిమీరిన చలువప్రదేశాలసంచారంవల్లను- నీటివ్యత్యాస గుణాలవల్లను-ఏదైనారోగాలు రావచ్చు- అంతేగాని యీటీపానమే ప్రధానకారణమనితప్పకదీనివలన మలేరియావస్తుందని తలచుటవివేకంగాదు-అనుభవంలేనివ్రాతను యిందుకు నాహరణం- టీఅభ్యాసం మంచిదికాదు. అనారోగ్యకరం-అతిమాత్రా నికుతుంది-జీర్ణకోశాన్ని పాడుచేస్తుంది, ఆకలి తగ్గుతుంది అని చెప్పడంలో సబబుంది.

ఇక తాంబూలచర్వణ విషయంలోగూడా యీ రీతిగతప్పక చలిజ్వరంవస్తుందనివ్రాశారు. మన స్టేటులో చెప్పలేనన్ని కాణాలతర్వాతనెగాక తమలపాకులే. తమలపాకు దుకాణాలదగ్గర బజార్లు ... యిండ్లలో తోడినెత్తురువలె తమలపాకులపుమ్ములు విరివిగాకనపిస్తాయి-నాకుగూడ తమలపాకుఅభ్యాసంవుంది.అందుకొరకే నేనీవ్యాసంవ్రాయుటలేదు- ఇంతవరకుమలేరియా సంబంధపుఏవ్యాధిగాని నాకురాలేదు-ఇదిగాక గురజాలతాలూకా "నడికూడె"అనుస్టేషనుకు సమీపంలోగల దాచేపల్లిగ్రామంలోకరణంగారు రోజుకు లేతతమలపాకులు సుమారు ౧౦౦కిపైగా ఆరగంటల్లో చర్వణంసులభంగాచేస్తాడు- ఇదివారినిత్యవిధి-వారికిశాస్త్రిగారు చెప్పినట్టివ్యాధి ఇంతవరకురాలేదు. ఒకవేళశాస్త్రిగారికి నాగవల్లీదళచర్వణంశరీరానికి పడదేమోకర్మం! అందువల్లవారొక్కరిఅనుభవాన్ని ప్రపంచంలోగలఅందరిమీద పనిచేస్తుందనిఅనడంలోమూరద్రుష్టికనపడుటలేదు తమలపాకులు జాస్తిగావాడితే ఉష్ణం హెచ్చుతోంది, కొంతబాధగూడా కలగవచ్చు రుచితెలియదు. అనివ్రాస్తేసరిగావుంటుంది. ఇటువంటిశీర్షికకుసంబంధంలేనివాటిని వ్రాస్తూ వాటికి "గురూపదేశాలు"అంటూ ఒకవిశేషణాన్ని తగిలించారు-అసలుఉపదేశం యిచ్చేటంతస్థితిలోనివికావు యివి.మనుష్యులకు తలావొకఅభ్యాసం (మంచిది కాని-చెడ్డది కాని)ఉండడంసహజం దానిని మానుటవానికి ప్రయత్నాతీతమైనసంగతి. ఇదియునుగాక యీశీర్షికలోనే "దంతరోగం కలవారికంటిజబ్బు తప్పకవుంటుంది"అనిగూడావ్రాశారు. ఈ"తప్పక" అనుశబ్దములోని అర్థాన్నిపరిశీలిస్తే నాకేమీదురవగాహనంగావుంది. ఊతపదంక్రింద వాడివుండొచ్చు. ఏప్రసిద్ధ డాక్టరుగారైనా అభిప్రాయంగానిఒకటి Reasonable గా చూపిస్తారా? దంతరోగానికి కంటిజబ్బుకువున్న సంబంధంఏమిటో! తెలుసుకొందాంపాపం! శాస్త్రులుగారుకష్టపడి ఏదోఒకఅనుభవంలేని విపరీతభావాలనువ్రాసి పత్రికపేజీలునింపుతున్నారు,

ఈలాగునపేర్ల లింగ ద్దులుతింటే మనుష్యుగూడా పుల్లింగద్దలంపుకొడుతుందట. ఇదిసామవేదంలోని భావాలని ప్రత్యేకంగావ్యాఖ్యానంచేశారు.అయితేసామవేదంగూడా శాస్త్రిగారు పఠించారా? ఏసందర్భంలోయీవిషయం ప్రతిపాదింపబడ్డదో ఆఘట్టాన్ని కనపరిచితేసంతోషిస్తాను.ఇటువంటిశీర్షికకుసంబంధంలేని అతకతవ్రాతలు చాలావున్నాయి. ఉల్లిగడ్డలుతింటే సోడవాసనకలిగివుంటుంది ఇక మనుష్యుగూడాఅవాసనవట్టంగాతట్టుతుందనివ్రాస్తారు- "అణుపరిమాణం మనః" అనిశాస్త్రజ్ఞులుచెప్పగావిన్నాను. అటువంటి సూక్ష్మపరిణామంగల మనస్సులోకివచ్చి పీరపరిలించారంటే చాలాగొప్పవిషయమన్నమాట.

కండ్లకులోచనాలు U.S.A. వారి తగిలిస్తే ముఖానికితప్పక ప్రకాశంకలుగుతుందని ఉపదేశించెయ్యలేదే? ఇదిగాక ఎప్పుడూకులో చనాలు కండ్లకుపెట్టుకుంటేనూ ఉన్నతపరీక్షకొరకు రాత్రింబగళ్లు గ్రంథవ్యాసంగంజేసినావారికే దీక్షతోచిన్న అక్షరములుగల గ్రంథాలు చాలాకాలంచూసినా చత్వారం [Short Sight]తప్పకవస్తుందని వ్రాయలేదే? తెలిసి వ్రాయలేదా? లేక తెలియకనా? అసలా మీరు సదాములోచనధారులగుటచేతనా? ఏది యేమైనా తరహాక్యంవుండేదిరిండి- అందుకనే దీన్ని నిరర్థించారు- నేనువ్రాసిన యీవిషయాన్ని నేత్రవైద్యులతో సలహాతీసుకొండి-అబద్ధం వ్రాతగాదు- లేకపోతే నే త్ర వైద్య ని పు ణు ల గు వారిని Consult చెయ్యండి-

ఇప్పుడు ఒకశీర్షికలోని దోషాలసంగతేయింతవరకువ్రాశాను- ఇక ఆంగ్లభాషావిజ్ఞానంసంగతి సంపాదకీయంసంగతి ఆటులనేవున్నాయి. మళ్లీ ఆవిషయాలను తర్కిద్దాం-

(ఇంకా వుంది)

త్వరలో ఇండియాపై జపాను యుద్ధము

చైనాకు అమెరికానుండిపోవుచున్న సైనిక రాయబారులవర్గముయొక్క అధిపతియగు బ్రిగేడియర్ జనరల్ జాన్ మెగ్రూడర్ గారు మార్చి 7వ తేదిన కలకత్తాకు చేరినారు. ఇండియాపై త్వరలో జపానుయుద్ధము చేయగలదని వారుచెప్పినారు. బ్రిటిషువారి ఆధిపత్యముక్రింద చైనీయులు అడవులలో యుద్ధముచేయగలశక్తి చూపినచో బర్మాలో చమురుగనులను, రేవులను రక్షింపగలుగుదురని వారుచెప్పిరి. బర్మాలో జపానీయుల విజయమునకు కారణము జపానీయులు అడవులలో పోరాడగల్గుటయేనని ...

వింతలోకము

రోగనివారణకై విమానములు

(బ్రిటిషుకొలంబియాలో హార్డురాక్ బొగ్గుగని ప్రమాదనివారణకు విమానములను పెట్టుకొనుటకై ప్రో)త్సహించుచున్నారు. ఇట్లుచేయుచో ముక్కులు గొంతుకలు ... పోవును. అవి లోపలికి పోవుటవల్ల ప్రతిపేట ఎందరో సిలికోసిస్ అను రోగముచే మరణించుచుండిరి.

తుపాకిగుండును దగ్గివేయుట

పూర్వము బ్రిటిషుప్రభుత్వపు మాంచెస్టర్ రెజిమెంట్ అను సైనికదళములో చేరియుండిన వాల్టర్ కింగుఅనువారు పోయిన ఐరోపా మహాయుద్ధమందు 1917 అక్టోబరు 26 తేదిన ... ఒకతుపాకిగుండు వారికి తగిలెను. ... బుధవారమువారు ... దగ్గుచుండగా ... ఆ తుపాకిగుండు బయటపడెను.



"ఈవాళ్ల ప్రొద్దున మెక్లీన్ లో పండ్లుతోమితిరా?"



"ఆహా! పండ్ల విషయమై జాగ్రత్తపడకున్న అపాయము కలుగునను విషయము మీకు బాగుగా తెలుసునే!"

మెక్లీన్ టూత్ పేస్టును వాడి పండ్లను ఆరోగ్యకరముగా, తెల్లగా, తళతళ మెరయునట్లు చేయుడు. ఈ పేస్టు ... తగ్గించును ... మీకు ఉల్లాసము కలుగచేయును



డాక్టరు

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీ క్రిందిమందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ
సమస్తమైనవాయివ్యాధులకు 60 మా॥ 4-0-0

స్త్రీసుధ
స్త్రీలకుసమస్తగర్భాశయవ్యాధులకు60మా॥3-0-0

ఆనందసుధ
బలహీనత సమస్తవ్యాధులకు 8 ఔ॥ 2-8-0

ప్రదరామృతము
స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహసుధ
సమస్త శుక్రనష్టములకు 60 మా॥4-0-0

రత్నసుధ
చర్మవ్యాధులకు రక్తశాకములకు 60మా॥ 4-0-0

దివ్యసుధ
గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60మా॥ 4-0-0

సర్వసుధ
ముష్టిమైథునమువలననగు బలహీనతకు60మా॥10,00

సర్వామృతము
పాండువు,దుష్టమేహం మొ॥వానికి60మా॥4-0-0

సుధానిధి
దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మా॥ 4-0-0

బాలసుధ
బాలురజ్వరము,అజీర్ణము మొ॥వానికి50మా॥1.0.0

దివ్యామృతము
స్త్రీల నొప్పులు మొ॥సమస్తవ్యాధులకు60మా॥4-0-0

జ్వరసుధ
సమస్తజ్వరములకు 100 మా॥ 5-0-0

విషమ జ్వరసుధ
చలిజ్వరము మొ॥ వానికి 60 మా॥ 5-0-0

అజీర్ణసుధ సమస్తఅజీర్ణములకు 100మా॥6-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములును గలవు. కేటలాగు ఉచితము.

జి రఘునాథ్ మల్

బ్యాంకర్

అబిడ్ రోడు హైద్రాబాదు-దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు:—
జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.
పత్తర్ ఘట్టి హైదరాబాదు.

వానికి... ఆటవస్తువు,

ఆపిల్లకు... బొమ్మ,

గాని... పాపము! యీ బిడ్డకు

జమ్మి వెంకట రమణయ్యగారి

లివర్ క్యూర్

నీయుడు

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులను కుదుర్చుటకు యీ 'లివర్ క్యూర్' తప్ప వేరొక మందు ఏ వైద్యశాస్త్రము నందునూ లేదని, ప్రసిద్ధులైన డాక్టర్లు వ్రాసియున్నారు. వారందరునూ, జమ్మి వెంకటరమణయ్యగారి 'లివర్ క్యూర్' నే ఉపయోగించమని సలహానిచ్చుచు, యీ 'లివర్ క్యూర్' ను హెచ్చుగా వాడుచున్నారు. నిష్ప్రయోజనములైన నకలు మందులనువాడి మోసపోకుడు.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు.
1/1, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.
ఇంకను:- బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, బెంగుళూరు, తిరుచునాపల్లి, విజయనగరము లందునూ ఆఫీసులు గలవు.

చందాదారులకు మనవి

మా చందాదారులు జాబులు వ్రాయునపుడు చందానెంబరు తెలుపుటలేదు. దయచేసి జాబు తోటి తమచందానెంబరు తెలుపగలరు.

మేనేజరు, గోల్కొండపత్రిక



బలహీనమైన బిడ్డలకు

డాంగ్రే

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును



ఏజంటు 3168 కింగ్సువే. సికింద్రాబాదు

కుసుమవ్యాధి, ఋతుమతులకుకల్గుబాధలు, వంధ్యాత్వము మృతగర్భము, మరియు యోనివ్యాధులకు చాలా ఉపయుక్తమైనది-

"సుందరీ సంజీవని"

(ఏనుగుమార్కు)

వెల 1 సీసా రు 1-0-0 3 సీసాలు రు 2-10-0

శుక్లనష్టము, స్వప్నస్ఖలనము, పటుత్వముతగ్గుట నరముల బలహీనత, సాధారణ బలహీనత వగైరాలకు ఉత్తమమైనది

"మకరధ్వజవటి" (బంగారుతో)

30 మాత్రల సీసా వెల 3-0-0

ఉంఝాఫార్మసి

గాంధిరోడ్, అహమదాబాద్, బొంబాయి, 2, పూనాసిటీ మరియు ఉంఝా

బి. ప్రాణజీవన్ వ్యాస్ అండుకో, సికింద్రాబాద్; నిజామాబాదు, వరంగల్

అన్నిచోట్ల ఏజంట్లు ఏర్పాటుకావలెను

ఏజన్సీలు షరతులు, కేటలాగుకొరకు వ్రాయుడు.

ద్రాక్షారిష్టము

నిత్యము సేవింపదగిన చల్లనిరుచికరమగు రసాయనము అజీర్ణము, కాళ్ళుచేతులు లాగుట, బలహీనత, నిద్రలేకపోవుట, అతిదుడుకు, దగ్గు, ఆయాసము, శుక్లనష్టము, కండ్లమంటలు, స్త్రీల రక్తప్రదరములు. శరీరము అరిపోవుట, తాపము, తగ్గించి, మేధాశక్తి, రక్తవృద్ధి, బలమునిచ్చును. మలబద్ధము తగ్గించి కాలనిరేచనముచేయును. ఆరోగ్యనిలయములయందును వేసవి నివాసములందును వాడతగినది.

కృష్ణాలేబరేటరీ, మద్రాసు.

సబ్ ఆఫీసు పార్కురోడ్, బెజవాడ.

స్టాకిస్టులు:—
సికింద్రాబాద్.:— 1. ఆర్ మాధవరావు 3418 కింగ్సువే.
వరంగల్:— 1. వి ఆర్. రాజలింగం 2. ఏ ఈశ్వర్. శేదారి 3. రవ్వా లింగయ్య 4. రవ్వా శివలింగం 5. వజినపల్లి రంగయ్య
ఖమ్మంమెట్టు,- 1 బొమ్మిడి రామకృష్ణయ్య అండ్ సన్సు 2. కాసోటి బాలయ్య అండ్ సన్సు
గద్వాల,— 1. హాటీ, అమృతము హార్ట్ ... గారు

వసంతకుసుమాకరం

మధుమేహము (Diabetes) అతిమూత్రము రాచకురుపులు మొదలగు సకలమేహవ్యాధులకు దివ్యౌషధము.

తులం. కల్గారు రు 20/-

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు.

బ్రాంచి:-సికింద్రాబాద్. 6 26. కింగ్సువే

కడుపునందలిపరిశుభ్రతకు

ప్రాతఃకాలపు ప్రథమ ఉపక్రమము

ఎట్టి శీతోష్ణస్థితియందైనను ఆరోగ్యవంతులుగానుండుటకు కడుపు పరిశుభ్రముగానుండవలెను, బుద్ధిమంతులు ఆరోగ్య సాధనములలోనెల్ల ఈనోస్ నే మొట్టమొదటిదిగా నెంచి ప్రతిదినము సేవింతురు.

ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"

ENO'S "FRUIT-SALT"

Golkonda Patrika

Volu 16 — No 85 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 12—3—1942

స్థానిక వార్తలు

[illegible]

... ...

[illegible]

... ...

[illegible]

... ...

పత్రికలకు సహాయము

[illegible]

స్త్రీ పురుషుడుగా మారుట

హైద్రాబాదులోని చిత్రము

(స్వ-వి) [illegible]

ఇంతవరకు ప్రపంచములో ఏయేదేశాలలోనో పురుషుడు స్త్రీ గాను స్త్రీ పురుషుడుగాను మారుచువచ్చినారని వింటూవుంటిమి- ఇప్పుడు హైద్రాబాదునగరములోనే ఈవింత జరిగినది- హైద్రాబాదు నగరములో సుల్తానుబజారులో [illegible]

... ...

[illegible]

... ...

[illegible]

... ...

[illegible]

వారమునకొక నారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనలు

అయ్యలారా, మీరు గ్రహించవలసిన అమూల్యమైన విషయము ఇదిగో!

1 ఒక సీసా టాటా కొబ్బెరనూనె షాంపూను కొనుము, (స్వల్పఖరీదు, [illegible])

2 వెంట్రుకలను తడుపండి.

3 [illegible]

[illegible]

టాటా కొబ్బెరనూనె షాంపూ

[illegible]

... ...

హైద్రాబాదు మున్నూరు మహాసభ ఆహ్వాన సంఘములో ప్రధానులను మున్నూరుకాపు సంఘ నాయకులున్ను అగు శ్రీయుత [illegible] గారు గుంటూరు జిల్లాలో గతవారము జరిగిన [illegible]

"[illegible]"

... ...

హైద్రాబాదు [illegible]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S Prathapa Reddy B. A. B. L